ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

<u>బులెటిన్ నెం. XXXV/101/2024</u>

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 18.12.2024 (బుధవారం) నుండి 22.12.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 31 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 05 నుండి 18 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో (ఈరోజు మధ్యాహ్నం 1300 నుండి 19.12.2024 ఉదయం 0830 గంటల వరకు) వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును మరియు తరువాత రెండు రోజులలో (19.12.2024 ఉదయం 0830 నుండి 21.12.2024 ఉదయం 0830 గంటల వరకు) అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు చివరి రోజు (21.12.2024)న వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 09 నుండి 19 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- డిసెంబర్ 15వ తేదీ తరువాత నారుపోసుకున్నట్లయితే వరి గంజ గట్టిపడే దశలో అధిక ఉష్ణోగ్రతల వల్ల సన్నగింజ రకాలలో పగుళ్ళు ఏర్పడి నూక శాతం అధికంగా ఉంటుంది. కావున రైతులు ఏప్రిల్ మొదటి వారం వరకు వరి కోతలు పూర్తి అయ్యేలా చూసుకోవాలి.
- ప్రస్తుత పొగమంచు వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గితెగులు, ప్రత్తిలో గులాబి రంగు పురుగు, వ్యవసాయ పంటలు, కూరగాయ పంటలు మరియు పండ్ల తోటలలో పెనుబంక మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం.
- ప్రస్తుత పొగమంచు వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఉధృతి పెరుగుటకు బాగా అనుకూలం, కావున రైతులు ప్రస్తుత ప్రత్తి పంటను తీసివేసి రాబోయే పంటలో పురుగు ఉధృతిని తగ్గించుకోవటానికి అవకాశం ఉంటుంది.
- డిసెంబర్ నెలలో ప్రత్తి పంటను తీసివేసి నీటి వసతి ఉన్న చోట రెండవ పంటగా నువ్వులు, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న లేదా కూరగాయ లాంటి పంటలను సాగు చేయాలి.
- ష్రెడ్డర్ పరికరాన్ని ఉపయోగించి ప్రత్తి మోదులను చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోతాయి.
- వరి యంత్రాలతో కోసేటప్పుడు వరి కొయ్యలు సాధ్యమైనంత వరకు నేలకు దగ్గరగా ఉండే విధంగా కోసుకోవాలి.

- వరి కోసిన తరువాత వరి దుబ్బలను కాల్చకుండా మల్చర్ ను (అందుబాటులో ఉన్న ప్రాంతాలలో) ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోయి పరియావరణానికి నష్టం కలుగకుండా ఉంటుంది.
- భాస్వరం రసాయనిక ఎరువును విత్తే సమయంలో మాత్రమె వేసుకోవాలి. నూనె గింజల పంటలలో భాస్వరంను సింగల్ సూపర్ పాస్ఫేట్ రూపంలో వేసుకోవడం వలన భాస్వరం తో పాటుగా కాల్సియం మరియు గంధకం పోషకాలు లభ్యంకావడం వలన గింజలో నూనె శాతం మరియు గింజ బరువు పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చును.

వరి

- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాలలో 15డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారి కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలసిన రక్షణ చర్యలు:
  - నారుమళ్ళపై ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో ఊతమిచ్చిపైన పలుచని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం పూట కప్పి వుంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి.
  - రాత్రి వేళల్లో నారుమడిలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్తనీరు పెట్టాలి.
  - 10-12 రోజుల దశలో నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా 1 కిలో యూరియాకి 2గ్రా. కార్బండాజిమ్ + మ్యాంకొజేబ్ మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి.
  - 2క్వింటాల బాగా చివికిన కోళ్ళు లేదా గొర్రెల ఎరువును 200 చదరపు మీటరు విస్తీర్ణం గల నారుమడికి ఆఖరి దుక్కిలో మరియు 1కిలో నత్రజని, 1కిలో భాస్వరం మరియు 1కిలో పొటాషియంలను ఇచ్చే రసాయనిక ఎరువులను విత్తే సమయంలో వేయవలెను.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి లేనిచో ప్రతి యాసంగిలో ఆఖరి దుమ్ములో ఎకరాకు 20కిలోల జింకు సల్ఫేట్ వేయాలి.**
- వరి ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించుకోవడానికి, వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.

## మొక్కజొన్న

- వానాకాలం వరి తరువాత మొక్కజొన్న పంటను జీరోటిల్లేజ్ పద్ధతిలో డిసెంబర్ మాసం చివరి వరకు విత్తుకోవచ్చును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో చలి ప్రభావం వలన మొక్కజోన్నలో భాస్వరం లభ్యంగాక పోవడం వలన ఆకులు ఊదారంగులోకి మారును. భాస్వరంలోప లక్షణాలు గమనించినట్లితే నివారణకు 10 గ్రా. 19-19-19 లేదా డి.ఎ.పి మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

## జొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జోన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జొన్నలో మొవ్వతొలుచు ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు, పంట విత్తిన 30-35 రోజుల దశలో ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకతో కలిపి కాండము సుడులలో వేయాలి.

## కంది

- పంట పిందె నుండి కోత దశలో ఉన్నది. ఈ దశలో శనగపచ్చ పురుగు మరియు మారుక మచ్చల పురుగు ఆశించుటకు అనుకూలం.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
    - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
    - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
    - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
    - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## శనగ

- పంట శాకీయ దశ నుండి పూత దశలో ఉన్నది.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- యాసంగిలో విత్తిన శనగ పంటకు 35-40 రోజులకు మరియు 55-65 రోజులకు తేలికపాటి నీటి తడి ఇచ్చినచో దిగుబడులు పెరుగుతాయి.
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.

## పేరుశనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నేటికి కలిపి మొక్కల మొదళ్ళ దెగ్గర నేలను తడిచేటట్లు పిచికారి చేయాలి.
- పూతదశలో ఉన్న పేరుశనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,
  - 5శాతం వేపగింజల కషాయాన్ని పురుగులు చిన్నదశలో ఉన్నప్పుడు పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారించుటకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 0.5గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- పెసర మరియు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
  - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరివేయాలి.
  - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తెల్ల దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు,

- పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
- 0.3గ్రా. థయోమిథాక్సాం లేదా 0.3మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- **మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**
- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సాం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో తెల్ల నల్లి (క్రింది ముడత) గమనించడమైనది. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఎట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

టమాట

- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు
  - ఉద్పతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.
  - అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
  - ఈ పురుగుల ఉద్పతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

- టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వంగ

- వంగలో రసం పీల్చే పురుగుల నివారణకు, 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

బెండ

- బెండలో తెల్లదోమ నివారణకు 2.0 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సాం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

బత్తాయి

- బత్తాయిలో మంగు నల్లి గమనించడమైనది. నివారణకు, 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 2మి.లీ. ఇథియాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో గజ్జి తెగులు ఆశించుటకు భాగా అనుకూలం. నివారణకు
    - తెగులు సోకినా కొమ్మలను, ఆకులను కత్తిరించి కాల్చివేయాలి.
    - 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో ఆకుముడత పురుగు ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా నివారణకు, 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.5మి.లీ. ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు, పొలుసు పురుగుల మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.5 గ్రా. థయోమిథాక్సామ్ + 2 మి.లీ. హెక్సాకొనజోల్ + 2.5 మి.లి వేప నూనె మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXV/101/2024

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 18.12.2024(Wednesday) TO 22.12.2024 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26°C to 31°C and 05°C to 18°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next two days (i.e., 1300 hrs of 17.12.2024 to 0830 hrs of 19.12.2024) and light to moderate rains or thundershowers very likely to occur at isolated places over Telangana during later two days (i.e., from 0830 hrs of 19.12.2024 to 0830 hrs 21.12.2024) and dry weather may prevail over different parts of the state during 21.12.2024. The maximum and minimum temperatures are likely to range between 28°C to 35°C and 09°C to 19°C respectively.

## Weather based Agromet Advisories

- Nursery raising beyond December 15th resulted in less head rice recovery as the crop experienced high temperatures at grain hardening stage in fine grain varieties.
- Prevailing foggy conditions are congenial for the incidence of Blast in Rice, Pink bollworm in Cotton, Aphids and Powdery Mildew in field crops, vegetables and orchards.
- Prevailing foggy conditions aggravate the incidence of Pink bollworm. So, farmers advised to remove the cotton to reduce the carry over effect for the next *kharif* season.
- Advised to remove the cotton crop in the month of December and take up the sowing of either Sesamum or Sunflower or Maize or Vegetable under assured irrigation.
- Make the cotton stalks into small pieces by using cotton Shredder.
- While harvesting the paddy with harvesters, leaving the stubbles very close to the ground as much as possible.
- Don't burn the paddy stubbles. Use the mulcher to make small pieces as they are readily decomposed without polluting the environment.
- Apply Phosphatic fertilizers as basal only. For oil seeds apply phosphorus in the form of single super phosphate as it contains calcium and sulphur in addition to the phosphorus which helps to increase the seed weight and oil content.

**Paddy**

- Most of the places in the State experienced less than 15°C. Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
  - Cover the nursery beds with polythene sheets or empty urea bags erected with iron rods or bamboo sticks during night and remove in the morning.
  - For better nursery growth, apply 1 kg urea along with Carbendazim + Mancozeb @ 2 g at 10-12 days after sowing.
  - Let out the water from the nursery bed in the morning followed by irrigate the nursery bed with fresh water.
  - Apply well decomposed poultry / sheep manure @ 2 Quintals at the time of land preparation and apply 1 kg Nitrogen 2 kg Phosphorus and 1 kg Potassium per 200 Sq Mtrs area at the time of sowing.

- Prevailing weather conditions (low night temperatures) are congenial for the deficiency of Zinc in rice nursery. To correct the Zinc deficiency, spray Zinc Sulphate @ 2 g per liter of water.
- Recommended to apply 20 kg of Zinc Sulphate per acre rice mono cropping area either after every three season of Rice or during Yasangi (Rabi).
- In view of incidence of stem borer in rice main field, apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery.

**Maize**

- Zero Tillage Maize sowing can be taken up to December month.
- Prevailing low night temperatures reduces the availability of Phosphorus and leads to turning of leaves in to purple colour in Maize. If phosphorus deficiency symptoms observed spray 19-19-19 or DAP @ 10 g per liter of water.
- Incidence of Fall Army Worm observed in Maize. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water around the whorls.

**Sorghum**

- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Sorghum vegetative stage. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Shoot Fly in Sorghum. To control apply 4 kg of Carbofuran 3G granules mixed with sand in whorls of the plants.

**Redgram**

- Crop is from pod formation to physiological maturity stage. And this stage is congenial for the occurrence of Helicoverpa and Maruca.
- To control Helicoverpa in Redgram, adopt the following measures
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
  - At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.
- Incidence of Maruca is noticed in late sown redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

**Bengalgram**

- Crop is from vegetative to flowering stage.
- Prevailing weather conditions are congenial for the incidence of Wilt in Bengalgram. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3g per liter of water and spraying of 13-0-45 @ 5g per liter of water.
- Advise to give light irrigation at 35-40 and 55-65 days after sowing to increase the yield.
- Incidence of Rizoctonia root rot may observe under moisture stress conditions. In some places incidence was noticed. To control give light irrigation if water is available.

## Groundnut

- Prevailing weather conditions are congenial for the incidence of Collar Rot disease in Groundnut. To control, soil drench with Carbendazim + Mancozeb @ 2g per liter of water around the affected plants.
- Incidence of Helicoverpa is noticed in Groundnut at flowering stage. To control,
  - Spray Neem oil @ 5ml per liter of water for first instar larvae
  - Spray Quinalphos @ 2 ml or Emamectin Benzoate @ 0.5g per liter of water for second and third instar larvae.
- Incidence of Spodoptera is noticed in Groundnut. To control,
  - Collect and destroy the affected leaves
  - Arrange 10-15 bird perches per acre
  - Spray 5% Neem oil to control early instar larvae.
  - In severe incidence spray Novaluron @ 1ml or Flubendiamide @ 0.2 ml per liter of water.

## Greengram and Blackgram

- Incidence of Spodoptera is noticed in Greengram and Blackgram. To control adopt the following measures
  - Collect and destroy the egg masses
  - Collect larvae along with the leaves and destroy
  - Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 1 ml per liter of water.

## Chillies

- Prevailing weather conditions are congenial for the occurrence of the following pests and diseases in Chillies.
- To control White Fly in Chillies,
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Spray Thiomethoxim @ 0.3 g or Imidachloprid @ 0.3 ml per liter of water.
- To control Dieback and Fruit Rot in Chillies, spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- To control Coneophora stem rot in Chillies, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.
- To control Thrips in chillies, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- To control incidence of Mites (downward curling) in chillies, spray Emamectin Benzoate @ 0.4g or Diafenthiuron @ 1.5 g Spiromesifen @ 1 ml or Fenpropathrin @ 0.34 ml per liter of water.
- To control Coneophora Twig Blight in Chillies, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

## Tomato

- Prevailing weather conditions are congenial for the occurrence of Helicoverpa and Pin Worm in Tomato. To control,
  - Arrange 10 pheromone traps per acre to monitor the incidence
  - As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water.

    - If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of Jassids and Thrips is noticed in Tomato. To control, spray Fipronil @ 2ml or Acephate @ 1.5 g per liter of water.

**Brinjal**

- Prevailing weather conditions are congenial for the occurrence of sucking pests in brinjal. To control spray Neem oil @ 5 ml per liter of water in the main field.
- To control the incidence of shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Bhendi**

- Prevailing weather conditions are congenial for the incidence of white fly in Bhendi, to control spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.

**Sweet Orange**

- Incidence of Mite (Mangu Nalli) is noticed in Sweet Orange. To control, spray Spiromesifen @ 1 ml or Dicofol @ 3 ml or Ethion @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are highly congenial for the incidence of Canker in Sweet Orange. To control,
    - Prune the affected twigs and leaves and burn them.
    - Spray Copper-Oxy-Chloride @ 30g + Streptocycline @ 1g per 10 liters of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Citrus Leaf Miner in Sweet Orange. As prophylactic measure, spray Neem Oil @ 5 ml per liter of water. If incidence is severe spray Profenophos @ 1.5 ml per liter of water.

**Mango**

- Prevailing weather conditions are congenial for the incidence of Hoppers, Scale Insects and Powdery Mildew in Mango. To control, spray Thiomethoxim @ 0.5g + Hexaconazole @ 2 ml + Neem Oil @ 2.5 ml per liter of water.

Principal Scientist (Agro) & Head